

మీకు తెలుసా..?

# కరెంట్ మీటర్

**1** భారత్ చేపట్టబోయే మానవ సహిత అంతరిక్ష యాత్రకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల నలుగురు వ్యోమగాముల పేర్లను ప్రకటించారు. వాళ్లెవరు?

**2** గజల్ విద్వాంసుడిగా ప్రసిద్ధిగాంచిన బాలీవుడ్ నేపథ్య గాయకుడు ఒకరు ఇటీవల మరణించారు. తన మరపురాని పాటలతో ప్రేక్షకులను అలరించి.. పద్మశ్రీ పురస్కారం అందుకున్న ఆ సంగీత విద్వాంసుడు ఎవరు?

**3** హైదరాబాద్ బ్రదర్స్‌గా పేరుగాంచిన కర్ణాటక సంగీత విద్వాంసులలో ఒకరు క్యాన్సర్‌తో బాధపడుతూ ఫిబ్రవరి 24న మరణించారు. ఆ సంగీతజ్ఞుడు ఎవరు?

**4** అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మకమైన 'ఎడిత్ అండ్ పీటర్ ఓడనెల్' పురస్కారం దక్కించుకున్న భారత సంతతి కంప్యూటర్ ఇంజినీర్?

**5** భారతీయ రేడియోలో 1952 డిసెంబర్‌లో సినీ గీతాల ప్రసారాన్ని నిషేధించడంతో... రేడియో సిలోన్‌లో బినాకా గీత్‌మాలా కార్యక్రమంతో మూడు తరాల భారతీయులను అలరించిన ప్రసిద్ధ తొలితరం రేడియో యాంకర్ ఇటీవల మరణించారు. ఆయన ఎవరు?

**6** గుజరాత్‌లోని ఓఖా నుంచి బేట్ ద్వారకను కలుపుతూ అరేబియా సముద్రం మీద 2.32 కిలోమీటర్ల పొడవైన కేబుల్ బ్రిడ్జి ఫిబ్రవరి 25న ప్రారంభమైంది. భారత్‌లోనే అతి పొడవైన తీగల వంతెనగా పేరుగాంచిన ఈ సేతువు పేరేంటి?

**7** భారతీయ సినిమా రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (డీపీఐఎఫ్ఎఫ్)– 2024'లో ఉత్తమచిత్రంగా ఎంపికైన పాన్ ఇండియా తెలుగు సినిమా ఏది?

**8** దివంగత బ్రిటిష్ మహారాణి ఎలిజబెత్– 2 వినియోగించిన రేంజ్ రోవర్ కారును 2.25 కోట్ల రూపాయల పైచిలుకు సొమ్ము వెచ్చించి ఓ భారతీయ వ్యాపారవేత్త సొంతం చేసుకున్నాడు. ఆయన ఎవరు?

**9** పాకిస్థాన్‌లో రాజకీయంగా కీలకమైన రాష్ట్రం పంజాబ్. ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌కు తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఇటీవల మాజీ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ కూతురు ఎన్నికయ్యారు. ఆమె పేరేంటి?

**10** ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఓ భారతీయ బౌలర్ 500 వికెట్ల మైలురాయిని దాటాడు. అంతేకాదు, ఇంగ్లండ్‌పై 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా రికార్డు సాధించాడు. ఆ బౌలర్ ఎవరు?





















## జవాబులు

1. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాన్షు శుక్లా
2. పంకజ్ ఉధాస్ (72 ఏండ్లు)
3. దారూరి శేషాచారి
4. ప్రొఫెసర్ అశోక్ వీరరాఘవన్
5. అమీన్ సయానీ (91) (బినాకా గీత్‌మాలా కొంత కాలం వివిధ్ భారతిలో కూడా ప్రసారమైంది.)
6. సుదర్శన్ సేతు
7. ప్రభాస్ నటించిన సలార్
8. యోహాన్ పూనావాలా
9. మరియం నవాజ్ షరీఫ్
10. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్